ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలి

- టీబీజీకేఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి లక్ష్మణ్

శ్రీరాంపూర్, ఏప్రిల్ 29 : శ్రీరాంపూర్ ఏరియా కార్మిక కుటుంబాలకు శుద్ధ జలం అందించేందుకు ఆర్వో ప్లాట్ ఏర్పాటు చేయాలని టీబీజీకేఎస్ ఏరియా ఇన్‌చార్జి పెట్టం లక్ష్మణ్, స్టీరింగ్ కమిటీ సభ్యుడు కే సురేందర్‌రెడ్డి, బండి రమేశ్, పానగంటి సత్తయ్య డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడారు. శ్రీరాంపూర్ డివిజన్ నస్పూర్, శ్రీరాంపూర్ ఏరియా విస్తరించి ఉంటుందన్నారు. యాజమాన్యం కేవలం నస్పూర్ ఏరియా, కృష్ణ కాలనీలో మాత్రమే ఆర్వో ప్లాట్ ఏర్పాటు చేసిందన్నారు. శ్రీరాంపూర్, సీసీసీ ఏరియా, నాగార్జున కాలనీ, ఆర్కే-8 కాలనీలో కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో మంజూరు చేయించి, శంకుస్థాపన చేసిన ర్యాపిడ్ గ్రావిటీ ఫోర్స్(ఆర్‌జీఎఫ్) ఫిల్టర్ బెడ్‌ల పనులు ఇప్పటికీ మొదలు కాలేదని ఆరోపించారు. వెంటనే మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. పొగాకు రమేశ్, అన్వేష్‌రెడ్డి, సాధుల భాస్కర్, మహిపాల్‌రెడ్డి, వికాస్, రాజునాయక్, ఉప్పాల సంపత్, బిరుదు శ్రీనివాస్, ఉత్తేజ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నీట్ నమూనా పరీక్ష

నస్పూర్, ఏప్రిల్ 29 : మంచిర్యాలలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నీట్, ఈఏపీ సెట్ నమూనా పరీక్ష నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిలా ప్రధాన కార్యదర్శి అభినవ్, సభ్యులు సత్యనారాయణ, ప్రణయ్, ఆకాంక్ష తదితరులు పాల్గొన్నారు.

జెనెటిక్ ఇంజినీరింగ్‌పై అవగాహన

నస్పూర్ , ఏప్రిల్ 29 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సైన్స్ శిక్షణ శిబిరంలో సోమవారం జీవశాస్త్రంలో భాగమైన జెనెటిక్ ఇంజినీరింగ్‌పై జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాస్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా కణ నిర్మాణం, కణాంగాల గురించి సూక్ష్మదర్శిని సాయంతో విద్యార్థులే పరిశీలించేలా ఏర్పాట్లు చేశారు. జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

కన్నెపల్లి, ఏప్రిల్ 29 : భీమిని మండలం తెలుగుపల్లె గ్రామానికి చెందిన ఉపాధి కూలీ పంబాల నాగయ్య (58) సోమవాం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం కూలీ పనులకు వెళ్లగా, 8 గంటల ప్రాంతంలో ఛాతిలో నొప్పి వస్తుందని తోటి కూలీలకు చెప్పి ఇంటికి వెళ్లాడు. నొప్పి ఎక్కువవడంతో ఆశ కార్యకర్త సీపీఆర్ చేసి, 108కు సమాచారం అందించారు. అంబులెన్స్ వచ్చేలోపే నాగయ్య మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను ఎంపీడీవో గంగామోహన్, ఎంపీవో సర్దార్ అలీ, ఏపీవో సంగర్సు భాస్కర్ పరామర్శించారు.

ఖండన ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా.. క్లుంబంట్ అయిన శ్రీమతి పసునూటి సువర్ణ, భర్త: అరవింద్, నివాసం: మంచిర్యాల గారి ఆదేశానుసారం తేది: 21-04-2024 నాడు నమస్తే తెలంగాణ దినపత్రికలో కొల్లూరి అనసూయ, కొల్లూరి భాస్కర్, కొల్లూరి పోశక్క, కొల్లూరి సుధీర్ గారల ద్వారా వెలువడిన ప్రకటనకు ఖండన ప్రకటన జారీ చేయునైది.

నా యొక్క క్లుయింట్ అయిన శ్రీమతి పసునూటి సువర్ణ గారు మంచిర్యాల సబ్-రిజిస్టార్ కార్యాయములో రిజిష్టర్డ్ దస్తావేజు నం. 4556/2010, 6038/2010, 6039/2010, 6040/2010 ల ద్వారా ఆయ దస్తావేజులలో పొందుపరిచిన షెడ్యూల్ ప్రకారంగా మంచిర్యాల శివారులోని సర్వే నం. 153/ఆ లోని భూమిపై పూర్తి స్వాధీనానుభవ, యాజమాన్య హక్కు సర్వాధికారాలు పొందియున్నారు. ఇట్టి రిజిష్టర్డ్ దస్తావేజులలో నమోదు చేయబడిన ఆస్తికి సంబంధించి ఎలాంటి తగాదాలు, గొడవలు, లావాదేవీలు, కోర్టు కేసులు వగైరా ఏమీ లేవు. నా క్లుయింట్‌కు తన తండ్రి నుండి రావలసిన వాటా కొరకు గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్-మంచిర్యాలలో కుటుంబ సభ్యులపై ఓ. ఎస్. నం. 25/2023 ద్వారా పార్టిషన్ దావా నమోదు చేయగ విచారణ నిమిత్తం పెండింగ్‌లో ఉన్న విషయం వాస్తవం అని నిర్ధారిస్తున్నాము. పైన పేర్కొనబడిన దస్తావేజుల షెడ్యూల్ లలో పొందుపరిచిన ఆస్తికి, గౌరవ న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న పార్టిషన్ దావాలో నమోదు చేయబడిన ఆస్తికి ఎలాంటి సంబంధం లేదు. పైన పేర్కొనబడిన ప్రకటనలో తెలిపిన విధముగా నా క్లుయింట్ పార్టిషన్ దావా సంబంధిత ఆస్తికి సంబంధించి ఎలాంటి మోసపూరిత విక్రయాలకు పాల్పడటం లేదు. కొల్లూరి అనసూయ, కొల్లూరి భాస్కర్, కొల్లూరి పోశక్క, కొల్లూరి సుధీర్ గారలు ఉద్దేశ్యపూర్వకంగా లేదు: 21-04-2024 నాడు వెలువరించిన బహిరంగ ప్రకటన పూర్తిగా అవాస్తవం. ఇట్టి ప్రకటనను ఉపసంహరించుకుంటున్నట్లుగా (7) రోజులలోగా ప్రకటించనట్లయితే సదరు వ్యక్తులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

ఇట్టి భూమికి సంబంధించి నా క్లుయింట్‌పై భవిష్యత్తులో ఇలాంటి అవాస్తవమైన ఆరోపణలు, ప్రకటనలు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేది: 27-04-2024 స్థలం: మంచిర్యాల

ఇట్లు: సం/- **గడ్డం శ్రీనివాస్,** న్యాయవాది
గౌతమినగర్, మంచిర్యాల. సెల్: 9440445131.

ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం

మందమర్రి, ఏప్రిల్ 29 : మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో సోమవారం నృత్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాకారులు కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షుడు రా కం సంతోష్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మ ధు, సీనియర్ కొరియోగ్రాఫర్ ఉప్పులేటి నరేశ్ మాట్లా డా రు. ఈ కార్యక్రమంలో సీనియర్ కొరియోగ్రాఫర్లు రామగిరి అర్జున్, అడ్డూరి లక్ష్మణ్, రిధం సది, పందిన మనోహర్, రమేశ్, అశ్విన్, ఉడుత సాగర్, ప్రేమ్, స్టాలిన్, తిరుపతి, విజయ్, దినేశ్, శ్రీధర్, సాయి, ప్రశాంత్, కల్యాణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

WANTED

jobs Apply Now!

★**హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



చెన్నూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీసీసీ నస్పూర్ : నస్పూర్ అంబేద్కర్‌కాలనీలో..

బీఆర్ఎస్ గ్రాఫ్ పెరుగుతున్నది

మందమర్రిలో ఇంటింటా ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- ప్రచారం సందర్భంగా ప్రజల్లో స్పందన
- ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు
- పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి..
- కాంగ్రెస్ వైఫల్యాలను వివరిస్తూ.. గులాబీ పార్టీకి ఓటువేయాలని కోరుతున్నశ్రేణులు

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 29 : లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ రోజు రోజుకూ పెరిగిపోతున్నదని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ప్రచారం సందర్భంగా ప్రజల నుంచి స్పందన లభిస్తున్నదని, తప్పకుండా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. నస్పూర్ మున్సిపల్ పరిధిలోని 10, 11వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం సాయంత్రం విలేజ్ నస్పూర్, అంబేద్కర్‌కాలనీ, తదితర ప్రాంతాల్లో ఇంటింటా తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య మాట్లాడుతూ.. మోసపూరితమైన వాగ్దానాలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు గరిసె రామస్వామి, కౌన్సిలర్లు వంగ తిరుపతి, జబీన్‌హైమద్, కుర్మిల్ల అన్నపూర్ణ, మాజీ వైస్ ఎంపీపీ పానుగంటి సత్తయ్య, మాజీ సర్పంచులు మల్లెత్తుల రాజేంద్రప్రసాద్, గుంట జగ్గయ్య, ముత్తె రాజేశం, నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, జాబ్రిగౌస్, గరిసె భీమయ్య, రవిగౌడ్, తోట దుర్గాప్రసాద్, అన్వేష్‌రెడ్డి, జనార్దన్, ఆకునూరి సంపత్, బండారి తిరుపతి, రుకుం తిరుమల్, పెరుక సత్తయ్య, జాడి భానుచందర్, పెద్దపల్లి వెంకటేశ్వర్లు, రామన్న, కాటం రాజు, ఆకుల రమేశ్, మాడుగుల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు చెన్నూర్ పట్టణంలో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 12,13వ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి, కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జోడు శంకర్, జగన్నాధుల శ్రీను, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, ఏప్రిల్ 29 : మందమర్రి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం రాత్రి ఇంటింటా ప్రచారం చేశారు. స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ప్రచారం.. మార్కెట్, ఒకటో జోన్ పరిసర కార్మిక కాలనీల్లో సాగింది. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మార్కెట్‌లో నిర్వహించిన ప్రచార ఊరేగింపులో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దుకాణాలకు వెళ్లి వ్యాపారులతో పాటు వినియోగదారులకు ప్రచార కరపత్రాలను అందించి మద్దతు తెలిపాలని కోరారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, సీనియర్ నాయకులు ఈశ్వర్, మద్ది శంకర్, బర్ల సదానందం, మేడిపల్లి మల్లేశ్, సీపెల్లి రాజలింగు, చేపూరి లక్ష్మణ్, వేల్పుల కిరణ్, కనకం రవీందర్, సీపెల్లి సాగర్, బెల్లం అశోక్, పూసాల ఓదెలు, మొగురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలి

పెంచికల్ పేట్, ఏప్రిల్ 29 : ఆదిలాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ, సిర్పూర్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి దండే విటల్ అన్నారు. మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన మొర్లిగూడ, జిల్లేడ గ్రామాల్లో సోమవారం మండల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు రెండు గ్రామాల నుంచి 40 మందిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గిరిజన గ్రామాలైన ఈ పల్లెలకు మిషన్ భగీరథ మంచినీరు అందించిన ఘనత కేసీఆర్‌దని కల్లబొల్లి మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదని ఈ పార్లమెంట్ ఎలక్షన్‌లో కాంగ్రెస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ జడ్పీటీసీ పుష్పలత, బీఆర్ఎస్ మండల నాయకులు రామగోని శంకర్ గౌడ్, బిట్టు శ్రీనివాస్, రాచకొండ కృష్ణ, కొల్లిపాక శ్రీనివాస్, ఇరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

లింగాపూర్‌లో..

లింగాపూర్, ఏప్రిల్ 29 : పాల్‌పూర్, చిన్న దాంపూర్, రాంనాక్‌తండా, ఎళ్లపటార్, జామల్‌ధార, లొద్దిగూడ గ్రామాల్లో వైస్ ఎంపీపీ అడే ఆత్మరాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్ కుమార్‌తో కలిసి ఎంపీపీ అడే సవిత, జడ్పీటీసీ ఆడ రక్కాబాయి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌లో..

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 29 : ఆసిఫాబాద్ పట్టణంలోని మార్కెట్ ఏరియాతో పాటు, జన్కాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. చిరు వ్యాపారస్తులను, జన్కాపూర్‌లో ఇంటింటా తిరిగి కారు గుర్తుకు ఓటేసి, ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణంలోని

ఆసిఫాబాద్‌లో..

హజ్రత్ సయ్యద్ అలీ అక్బర్ బేగ్ జమెదార్ బాబా దర్గాలో మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు అహ్మద్, ఉద్యమ గాయకుడు ఇర్ఫాన్, నాయకులు నిసార్, సాజిద్, అహ్మద్, తాజ్, ఇమ్రాన్, ఇస్లాం, తారిఖ్ ,మహమ్మద్, ఖాసీం, అహ్మద్, తాజ్, తారిక్, ఇమ్రాన్, ఇస్లాం, ఎస్ కే అహ్మద్, ఖాలీద్, సాలం, మొహమ్మద్, ఖలీల్, ఖాసీం, సుప్రజ, ఉమ, లలిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మొర్లిగూడలో మహిళలు, నాయకులతో ఎమ్మెల్సీ దండే విటల్

లింగాపూర్ : గోపాల్‌పూర్ తండాలో..

మే డే పోస్టర్లు విడుదల

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 29 : మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మే డే పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శ్యాంకుమార్, ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి తిరుపతి, ఉపాధ్యక్షుడు ఉప్పులేటి రామస్వామి, ఆవుల శ్రీనివాస్, కుమారస్వామి, నవీన్, ఇప్పరవి, వెంకటేశ్, రాకేశ్, మోకనపల్లి శశిధర్ పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, ఏప్రిల్ 29 : మాదారం టౌన్‌షిప్‌లో ఎస్సీసీసీడబ్ల్యూ, ఇప్టూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి నాయకులు మే డే పోస్టర్లను విడుదల చేశారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఇప్టూ ఏరియా ఉపాధ్యక్షుడు రాజు, నాయకులు బుచ్చన్న, నాందేవ్, వినోద్, రాజ్‌కుమార్, స్కైలాబ్, భరత్‌కుమార్, శకుంతల, పోచమ్మ, సీహెచ్ లక్ష్మి, చంద్రమ్మ, తిరుపతమ్మ, మల్లేశ్వరి, ప్రశాంతి, ఆర్ రేఖ, ఓదమ్మ పాల్గొన్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, ఏప్రిల్ 29 : కన్నెపల్లి మండల కేంద్రంలో సీపీఎంఎల్, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు మే డే కరపత్రాలను విడుదల చేశారు. నాయకులు మనోహర్, భీమేశ్, మధునయ్య పాల్గొన్నారు.

కైర్‌గూడ ఓసీపీలో..

రెబ్బెన, ఏప్రిల్ 29 : బెల్లంపల్లి ఏరియా ఖైర్‌గూడ ఓసీపీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వాల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు. గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఖైర్‌గూడ ఓసీపీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జూపాక రాజేశ్, కిరణ్‌బాబు, మీస చంద్రశేఖర్, దివాకర్, సీ రిలేషిష్ట్ ఇన్‌చార్జి పుట్ట అంజయ్య, నాయకులు దిలీప్, అన్నం రాజ్‌కుమార్, కోటి, నరేశ్, సుధాకర్, వీరు, గోపాల్ పాల్గొన్నారు.

ముగిసిన కస్టడీ

రెబ్బెన, ఏప్రిల్ 29 : మండలంలోని పాసిగాం గ్రామ శివారులో గల భీంరావ్ బాబా ఆశ్రమం వెనుక వ్యవసాయ భూమిలో బాలుడిని పాతిపేట్టగా, మృతదేహాన్ని వెలికితీశారు. ఈ కేసులో భీంరావ్ బాబా, బాలుడి తండ్రి శ్రీనివాస్‌ను 19న రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు భీంరావ్‌బాబాను 28న కోర్టు అనుమతితో రెండు రోజులు పోలీస్ కస్టడీకి తీసుకోగా, సోమవారంతో ముగిసినట్టు సీఐ చిట్టిబాబు, ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. చెట్ల మూలికలు, వివిధ రకాల నూనెలతో పూజలు, వైద్యం చేసే వస్తువులున్నాయని చెప్పడంతో పోలీసులు నిందితుడిని తీసుకొని సంఘటనా స్థలానికి వెళ్లారు. పంచుల సమక్షంలో వాటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం కోర్టులో హాజరు పర్చి ఆసిఫాబాద్ జైల్లో అప్పగించినటుల సీఐ, ఎస్ఐలు తెలిపారు.

విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

- ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు వివేకానంద్ రాజేంద్ర జదావర్

మాట్లాడుతున్న వివేకానంద్ రాజేంద్ర జదావర్

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 29 : ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ నియోజకవర్గ పరిధి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు వివేకానంద్ రాజేంద్ర జదావర్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం పోలీసు పరిశీలకుడు రాజేశ్ కుమార్ సక్సేనా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ సురేశ్ కుమార్‌తో కలిసి మోడల్, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా నోడల్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రతీ విభాగం అధికారులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల పరిశీలన..

సిర్పూర్(టీ), ఏప్రిల్ 29 : హుడ్కులీ, వెంకట్రావ్‌పేట్‌లోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్‌రావుతో కలసి వివేకానంద్ రాజేంద్ర జదావర్ పరిశీలించారు. వాహనాల తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న ప్రతీ వస్తువును సీజ్ చేయాలని సిబ్బందికి సూచించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 29 : పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైందని, అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్‌నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేశ్‌తో కలిసి సెక్టార్ అధికారులు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పనిసరిగా సందర్శించాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు అసౌకర్యం కలుగకుండా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలి

వేసవి పూర్తయ్యే వరకు ఇంటింటా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్‌లో వారితో సమావేశం నిర్వహించారు. గ్రామీణ నీటిపారుదల శాఖ ఈఈ వెంకటపతి, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

'అర్షద్‌కు చైర్మన్ కుర్చీపై కూర్చుండే అర్హత లేదు'

బెజ్జూర్, ఏప్రిల్ 29 : బెజ్జూర్ మండల కేంద్రంలోని సహకార సంఘం చైర్మన్ కుర్చీపై కూర్చుండే అర్హత అర్షద్ హుస్సేన్‌కు లేదని సహకార సంఘం చైర్మన్ కుర్సింగ ఓం ప్రకాశ్ అన్నారు. కోర్టు ఆర్డర్ ఉందంటూ అర్షద్ హుస్సేన్ తనకు తానే చైర్మన్‌గా ప్రకటించుకొని ఆదివారం చైర్మన్ కుర్చీపై కూర్చోవడం సరికాదని పేరొకన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మండల కేంద్రలంలోని సహకార సంఘంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అర్షద్ హుస్సేన్‌కు కోర్టు ఆర్డర్ ఉంటే ఆర్డర్ కాపీని జిల్లా సహకార శాఖ అధికారులకు సమర్పించి, అధికారికంగా జిల్లా అధికారుల ప్రకటనతో చైర్మన్ పదవిని పొందాలని సూచించారు. అధికారుల అనుమతి లేకుండా చైర్మన్ కుర్చీపై కూర్చున్నందుకు అయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెకర్లు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

భీమారం, ఏప్రిల్ 29 : భీమారం మండలం మద్దికల్‌లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ పరిశీలించారు. అనంతరం తహసీల్ కార్యాలయంలో మాట్లాడారు. కొనుగోళ్ల విషయంలో నిత్యం అధికారులకు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ కృష్ణ, ఆర్ఐ స్రవంతి తదితరులున్నారు.

బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ప్రారంభం

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 29 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ ఉచిత శిక్షణ శిబిరాన్ని సోమవారం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లూరు సుధాకర్ ప్రారంభించారు. ఉదయం 7 నుంచి 8:30 గంటల వరకు మంచిర్యాల పట్టణంలోని గ్రీన్ సిటీలోని మాస్టర్స్ బ్యాడ్మింటన్ (రూబీ) అకాడమీలో శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మధు, రూబీ అకాడమీ బాధ్యుడు నరసింహ స్వామి పాల్గొన్నారు.

అంతర్జాతీయ నృత్య దినోత్సవం

మందమర్రి, ఏప్రిల్ 29 : మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో సోమవారం నృత్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాకారులు కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నృత్య కళా సమ